క్లుప్తంగా

పశువులకు ముందస్తు టీకాలు వేయించండి



శాంతినగర్/మల్దకల్: పాడి పశువులకు ముందస్తు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని శాంతినగర్ పశుసంవర్ధక శాఖ డాక్టర్ స్వరూప రాణి అన్నారు. వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పైపాడులో పశువులకు సోకే ముద్దచర్మ వ్యాధికి సంబంధించి వ్యాధి నిరోధక టీకాలు వేశారు. పైపాడులోని 1,2 వార్డుల్లోని 38 మంది రైతులకు చెందిన 185 ఆవులు, ఎద్దులు, 225 గేదెలకు, మొత్తం 410 పశువులకు టీకాలు వేసినట్లు డాక్టర్ పేర్కొన్నారు.

• మల్దకల్ మండలంలో పశువులకు సీజనల్‌గా వచ్చే వ్యాధులతో పాటు ముద్ద చర్మ, గొంతు వాపు వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాధికారిణి ఉష సూచించారు. మండలంలోని అమరవాయి, అడవిరావల్‌చెర్వు గ్రామాల్లో పశువులకు ముద్ద చర్మ, గొంతువాపు నివారణ టీకాలను వేశారు.

రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి

అయిజ: జిల్లాలోని రాజోళి మండలంలో పెద్ద ధన్వాడ వద్ద నిర్మించ తలపెట్టిన ఇథనాల్ ఫ్యాక్టరీని అడ్డుకున్న రైతులపై పోలీసులు పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని టీడీపీ నాగర్‌కర్నూల్ పార్లమెంటరీ కార్యదర్శి సుధాకర్ గౌడ్, బీఎస్పీ అలంపూర్, గద్వాల అసెంబ్లీ అధ్యక్షులు శశి, రాజులు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమ్మతికి వెతిరేకంగా నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం పనులను నిలువరించకుండా బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాయలసీమ నుంచి గుండాలను పిలిపించుకొని రైతులపై దాడులు చేయించారని వాపోయారు. వెంటనే రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయకుంటే నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా ప్రభావతి



మల్లెపోగు ప్రభావతి

మానవపాడు: మండలంలోని ఎ. బుర్దిపాడు గ్రామానికి చెందిన మల్లెపోగు ప్రభావతిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా 12 మండలాలకు చెందిన మహిళా సమైఖ్య అధ్యక్షుల ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించగా జిల్లా సమైఖ్య అధ్యక్షురాలుగా మల్లెపోగు ప్రభావతి ఎన్నికైంది. ఈ సందర్భంగా తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ప్రభావతి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గీత కార్మిక సంఘం ఎన్నిక



గద్వాల క్రైం: జోగుళాంబ గద్వాల జిల్లా నూతన గీత కార్మిక సంఘం ఎన్నికను మంగళవారం ఆ సంఘం నాయకులు ఎన్నుకున్నట్లు ఎన్నికల పర్యవేక్షణ అధికారి యాదగిరి తెలిపారు. పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో కల్లు గీత కార్మిక సంఘం ఎన్నికలను నిర్వహించినట్లు తెలిపారు. సభ్యులంతా ఏకగ్రీవంగా జీ కృష్ణను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడుగా నంద కిషోర్‌గౌడు, కమిటీ డైరెక్టర్లుగా పద్మావతి, సుజాత, రఘుపతి గౌడులను ఎన్నుకున్నారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఎక్సైజ్ సీఐ గణపతిరెడ్డి, ఎస్ఐ వెంకటేష్, పోలీసు సిబ్బంది కృషి చేసినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి వారిని ప్రత్యేకంగా అభినందించారు. కల్లు గీత కార్మికుల సమస్యల విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. నూతన కమిటీని గద్వాల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పచ్చర్ల శ్రీధర్‌గౌడు, వీరన్నగౌడు, రఘురాజ్‌గౌడు, కొంకల సీతా రాములు గౌడు, శ్రీనివాస్‌గౌడులు శుభాకాంక్షలు తెలిపారు.

రక్తహీనత సమస్య లేకుండా చూసుకోవాలి



ధరూరు: యుక్త వయసులో ఉన్న కిశోర బాలికలు రక్తహీనత సమస్య లేకుండా ఉండేందుకు మంచి బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకోవాలని ఐకేపీ సీసీ నవీన్ కుమార్ అన్నారు. మండలం లోని కొత్తపాలెంలో స్నేహ బాలికల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ సంఘం సభ్యులు, కిశోర బాలికలు, తదితరులు పాల్గొన్నారు.



అలంపూర్ మండలం బుక్కాపురంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



ఎ.బుర్దిపాడులో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ జోషి శ్రీనివాస్‌శర్మ



రాజశ్రీ గార్లపాడులో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ నరేష్

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

• ఆయా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు
• దరఖాస్తులు స్వీకరించిన అధికారులు

సాక్షి, నెట్‌వర్క్: రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం తీసుకొచ్చిన భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు శాశ్వత పరిష్కారం అవుతాయని మానవపాడు తహసీల్దార్ జోషి శ్రీనివాస్‌శర్మ మంగళవారం మండలంలోని ఎ.బుర్దిపాడు గ్రామంలో భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. సమస్యను బట్టి తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ స్థాయిలో పరిష్కరించవచ్చని తెలిపారు. భూభారతి చట్టం ద్వారా మార్పులు తెచ్చి సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కరుణాకర్, అధికారులు పాల్గొన్నారు.

• అలంపూర్ మండలం బుక్కాపురం గ్రామంలో తహసీల్దార్ మంజుల భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల నుంచి భూ సమస్యలపై అధికారులు ఫిర్యాదుల స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ సహాయకులు సుచిత్ర, ఆంజనేయులు, ఆర్ఐలు దుర్గా సింగ్, మాసుం బాష ఉన్నారు.

• శాంతినగర్, వడ్డేపల్లి మండలంలోని తనగల గ్రామంలోని రెవెన్యూ సదస్సులో 22 దరఖాస్తులు స్వీకరించినట్లు డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ వీర భద్రప్ప, ఆర్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

• కేటీదొడ్డి మండలంలోని చింతలకుంట, అప్పకొండహళ్లి గ్రామాల్లో బుధవారం భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

• మల్దకల్ మండలంలోని సద్దలోనిపల్లి, మల్లెందొడ్డిలో డిప్యూటీ తహసీల్దార్ ఝాన్సీరాణి దరఖాస్తులు తీసుకున్నారు. ఆయా గ్రామాలలో 85 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

• ఎర్రవల్లి మండలంలోని రాజశ్రీ గార్లపాడులో తహసీల్దార్ నరేష్ రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్ఐలు శంశీర్, శ్రీనివాస్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

• ధరూరు మండలంలోని ఉప్పేరులో తహసీల్దార్ నరేందర్ రెవెన్యూ సదస్సును నిర్వహించారు. మొత్తం 23 దరఖాస్తులు వచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో డీటీ అలివేలు మంగమ్మ, ఆర్ఐలు తిరుమలేష్, తేజ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన విద్య అందించాలి



క్యాతూర్‌లో స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ చేస్తున్న అధికారులు

సాక్షి, నెట్‌వర్క్: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి వారి విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చ చేయాలని మల్దకల్ ఇన్‌చార్జి ఎంఈఓ సురేష్ తెలిపారు. మంగళవారం బడి బాట కార్యక్రమంలో భాగంగా మల్దకల్, అమరవాయి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో జీహెచ్ఎం నరేష్, హాస్టల్ వార్డెన్ సురేష్‌గౌడు, సీఆర్పీలు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

• ఉండవెల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో బడి బాట నిర్వహించారు.

• ఇటిక్యాల మండల కేంద్రంలోని జిల్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ హెచ్ఎం పాగుంటన్న ఆధ్వర్యంలో మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు ప్రధానోపాధ్యాయులకు, సీసీహెచ్‌లకు అవగాహన కల్పించారు. పాఠశాల అవరణలో గ్రామ స్థాయి విద్యార్థి కమిటీ సమావేశంలో జీహెచ్ఎం పాగుంటన్న మాట్లాడారు. గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

• అలంపూర్ మండలం క్యాతూర్‌లో బడిబాట, స్నేహ 12వ సెషన్ ముగింపు కార్యక్రమానికి ఎంపీడీఓ పద్మావతి, ఎంఈఓ అశోక్‌కుమార్, ఏపీఎం ప్రవీణ, సీసీ విజయలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్, పుస్తకాలు అందించారు.



ఇటిక్యాలలో ఉపాధ్యాయులకు సూచిస్తున్న మండల విద్యాధికారి

• మానవపాడు మండలంలో సీడీపీఓ సుజాత బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు.

• గట్టు మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఎంఈఓ కార్యాలయంలో పాఠ్య పుస్తకాలను ఎంఈఓ నల్లారెడ్డి ఆయా పాఠశాలల హెడ్మాస్టర్లకు ఎంఈఓ అందజేశారు.

• ఎర్రవల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వివిధ కాలనీలలో సంచరించి బడి బయటి పిల్లల్ని గుర్తించి పాఠశాలకు పంపించాలని వారి తల్లిదండ్రులకు సూచించారు.

కిషోర బాలికలకు బహుమతుల ప్రదానం

ఉండవెల్లి: మండలంలోని ప్రాగటూరు గ్రామంలో వేసవి కాలంలో కిషోర బాలికలకు క్రీడలు నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో బాలికలకు గ్రామంలోని నాయకులు, అధికారులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోపాల్, సీపీఎం జిల్లా నాయకులు మద్దిలేటి, ఆర్జీస్, శేఖర్, పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి: కేసు నమోదు

ఉండవెల్లి: మండలంలోని బస్వాపురంలో జయరాముడు ఇంట్లో ఉండగా, చంద్రశేఖర్ రెడ్డి దాడి చేశాడు. దీంతో జయరాముడు మంగళవారం ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ వీరన్న తెలిపారు. చంద్రశేఖర్‌రెడ్డి పొలంలో విద్యుత్ పరికరాలు తీసుకెళ్లినట్లు అనుమానంతో జయరాముడి ఇంటిమీదికి వెళ్లి దాడి చేశాడు. దీంతో చేతికి తీవ్ర గాయాలయ్యాయి. జయరాముడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

7తులాల బంగారం చోరీ

ఉండవెల్లి: మండలంలోని మెన్నిపాడు గ్రామంలో రామన్‌గౌడు ఇంట్లో కుటుంబ సభ్యులతో కర్నూల్ జిల్లా మద్దిలేటి స్వామి దేవస్థానానికి ఈ నెల 6న వెళ్లివచ్చారు. ఇంట్లో 16 తులాల బంగారు ఉండడంతో అందులో గుర్తు తెలియని వ్యక్తులు 7 తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించారు. ఇంట్లో ఎవరో తీశారని అనుమానించి ఆరా తీశారు. ఎక్కడా బంగారం లభ్యం కాకపోవడంతో మంగళవారం రామన్‌గౌడు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ వీరన్న తెలిపారు.

రెండు బైకులు ఢీ: వ్యక్తులకు గాయాలు

ఉండవెల్లి: మండలంలోని జాతీయ రహదారిపై ఉండవెల్లి నుంచి కర్నూల్‌కు వెళ్తుతుండగా, కర్నూల్ నుంచి ఉండవెల్లికి తల్లికొడుకు బైక్‌పై వస్తున్నారు. ఈ క్రమంలో రెండు బైకులు ఎదురెదురుగా ఢీ కొన్నాయి. దీంతో క్యాతూరుకు చెందిన వాసవికి కాలు ఫ్యాక్చరైంది. మరో బైక్‌పై ఉన్న కోటికి కాలు ఫ్యాక్చరైంది. మిగితా ఇద్దరికి స్వల్ప గాయాలు కావడంతో వారిని 108లో కర్నూల్ ఆస్పత్రికి తరలించారు.

గద్వాల సీడ్ పత్తి రైతులకు న్యాయం చేయండి



కోదండారెడ్డికి వినతిపత్రం ఇస్తున్న కుర్వ విజయ్‌కుమార్, సీడుపత్తి రైతులు

గద్వాల: గద్వాల జిల్లాలోని సీడ్‌పత్తి రైతులకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ నాయకుడు కుర్వ విజయ్‌కుమార్ సీడ్‌పత్తి రైతులతో కలిసి హైదరాబాదులో రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డికి వినతిపత్రం అందజేశారు. గద్వాల జిల్లాలోని సీడ్‌పత్తి రైతులకు సీడ్ కంపెనీలు చేసిన మోసాలతో చాలా కుటుంబాలు రోడ్డునపడ్డాయన్నారు. దీనికి ప్రధానంగా సీడ్ కంపెనీలు రైతులకు మధ్యన సీడ్ ఆర్గనైజర్లకు ఏర్పాటు చేసుకుని పత్తివిత్తనాలను నేరుగా రైతుకు ఇవ్వకుండా ఆర్గనైజర్ల ద్వారా ఇస్తూ మాఫియా దందా చేస్తున్నట్లు వినతిలో పేర్కొన్నారు. సీడురైతులతో నేరుగా సీడుకంపెనీలు ఒప్పందం చేసుకుని ఇందుకు ప్రత్యేక చట్టం చేసి గద్వాల సీడుపత్తి రైతులకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో సీడురైతులు తిమ్మన్న, నర్సింహులు, ఆంజనేయులు, వెంకట్‌రెడ్డి, కృష్ణ, శివ పాల్గొన్నారు.

సీడ్ తయారీలో ప్రభుత్వ నియమాలు పాటించాలి

ఎర్రవల్లి: విత్తనాలు తయారు చేస్తున్న కంపెనీలు తప్పకుండా ప్రభుత్వ నియమాలను పాటించాలని విజిలెన్స్ సీఐ గణేష్ అన్నారు. మంగళవారం మండలంలోని వేముల శివారులో శ్రీరామ అగ్రి జెనిటిక్స్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీని విజిలెన్స్ సిబ్బందితో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కంపెనీకి చెందిన పలు స్టాక్ రిజిస్టర్లతో పాటు వివిధ రికార్డులను పరిశీలించారు. వారు తయారు చేసిన విత్తనాలను, వాటి వివరాలను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలను మాత్రమే కంపెనీలో తయారు చేయాలని సూచించారు. విత్తనం ప్యాకెట్‌పై తయారు చేసిన కంపెనీ వివరాలు, బ్యాచ్ నెంబర్, తయారీ తేదీ, ముగింపు గడువు, జెర్మినేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలు తప్పకుండా ఉండాలన్నారు. నకిలీ విత్తనాలను తయారు చేసి రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో విజిలెన్స్ ఎస్ఐ శ్రీరాము, ఏసీటీఓ సురేష్, ఏఓ రవికుమార్, తదితరులు ఉన్నారు.

నిషేధిత ప్లాస్టిక్ వాడితే చర్యలు తప్పవు

అయిజ: వ్యాపార దుకాణాల నిర్వాహకులు, చిరు వ్యాపారులు నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వాడితే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ సీహెచ్ సైదులు హెచ్చరించారు. మంగళవారం మున్సిపల్ అధికారులు, సిబ్బంది ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించే వ్యాపార దుకాణాలపై దాడులు నిర్వహించారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లను గుర్తించి దుకాణాల యజమానులకు జరిమానా విధించారు. రెండోసారి విధించే జరిమానా పెద్ద మొత్తంలో ఉంటుందని, మూడోసారి పునరావృతం అయితే వ్యాపార దుకాణం అనుమతులు రద్దు చేస్తామని మున్సిపల్ అధికారులు హెచ్చరించారు. కార్యక్రమంలో ఇన్విరాన్మెంటల్ ఇంజినీర్ సురేష్, శానిటేషన్ జవాన్లు ప్రకాష్, సురేందర్, ఆనంద్, రాకేష్ పాల్గొన్నారు.



జరిమానా విధిస్తున్న మున్సిపల్ సిబ్బంది

ఎర్రవల్లిలో ఏరువాక సందడి

ఎర్రవల్లి: మండల కేంద్రంలోని వివిధ దుకాణాలు మంగళవారం జనాలతో రద్దీగా మారాయి. ఈ సందర్భంగా బుధవారం రైతుల మొదటి పండుగ ఏరువాక పౌర్ణమి ఉండటంతో కూడలిలోని పలు బట్టలు, కిరాణం, పూలకొట్లతో పాటు తదితర షాపులు వివిధ వస్తువుల కొనుగోళ్లతో రద్దీగా మారాయి. దీంతో కూడలిలో ఎక్కడ చూసినా జన సంద్రంతో పండగ వాతావరణంలా సందడిగా నెలకొంది.

భూమి కబ్జా చేశారని ఆత్మహత్యాయత్నం



కేటీదొడ్డి: అధికారుల అండదండలతో ఓ వ్యక్తి ప్రభుత్వ తమ భూమిని అక్రమించుకునేందుకు ప్రయత్నించడంతో వనస్తాపం చెందిన రైతు పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మంగళవారం కేటీదొడ్డి మండలంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు, బాధితుల వివరాల ప్రకారం.. కేటీదొడ్డి మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన ముచ్చు సవారప్ప, బంగారప్పలు అన్నదమ్ములు. ఉమిత్యాల గ్రామ శివారులో వారికి వ్యవసాయ భూమి ఉంది. వారి పొలానికి సమీపంతో ప్రభుత్వ భూమిని బస్వాపురం గ్రామానికి చెందిన నీళ్లబాయి ఆంజనేయులు కబ్జాకు పాల్పడుతున్నాడని గతంలోనే ముచ్చు బంగారప్ప కేటీదొడ్డి తహసీల్దార్‌కు, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ముచ్చు రంగప్ప కుటుంబ సభ్యులు ఆరోపించారు. సోమవారం రాత్రి ఆంజనేయులు హిటాచితో ప్రభుత్వ భూమిని (గుట్టను) చదును చేశాడు. అంతే కాకుండా ముచ్చు సవారప్ప, బంగారప్ప వ్యవసాయ భూమిలో గెట్లను చదును చేయడంతో మనస్థాపానికి గురైనా ముచ్చు బంగారప్ప పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడాడు. దీన్ని గమనించిన కుటుంబ సభ్యులు ఆయనను చికిత్స కోసం గద్వాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. దీనిపై వివరణ కోరేందుకు అధికారులను సంప్రదించేందుకు ఫోన్‌లో ప్రయత్నించగా, ఎవరూ అందుబాటులోకి రాలేదు.

బాలకార్మిక వ్యవస్థను రూపుమాపాలి

గద్వాల: బాలకార్మిక వ్యవస్థను సమూలంగా రూపుమాపాలని, ఇందుకోసం ప్రజలను భాగస్వాములుగా చేయాలని అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో అంతర్జాతీయ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో ఈనెల 9వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో కార్మిక శాఖ అధికారి వేణుగపాల్, డీడబ్ల్యూఓ సునంద, డీసీపీఓ నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

శాంతినగర్: బాలల సంక్షేమంపై అందరు బాధ్యత తీసుకోవాలని 1098 చైల్డ్‌హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ శివలీల అన్నారు. వడ్డేపల్లి మండలంలోని కోయిల్‌దిన్నె గ్రామంలో మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బాలల సంక్షేమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలల సమస్యల పరిష్కారం కోసం 100, 1098 ఫోన్ చేయాలని, చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేయడం నేరమన్నారు. బాలకార్మికులు ఎక్కడైనా పనిచేస్తుంటే అక్కడికి చేరుకుని బాలకార్మిక చట్టం ప్రకారం పనిచేయించుకుంటున్న యజమాని, తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. సమావేశంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్, పంచాయతీ కార్యదర్శి, పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



బాలల హక్కుల చట్టం గురించి వివరిస్తున్న జిల్లా కోఆర్డినేటర్ శివలీల



పెద్దపాడులో సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్

బాలలంతా బడిలోనే ఉండాలి

గట్టు: బడీడు పిల్లలంతా తప్పని సరిగా బడిలోనే ఉండాలని, బాలలపై ఏ విధమైన వేధింపులు, ఆకృత్యాలు, హింస జరుగకుండా బాలల సంరక్షణ కమిటీ చూసుకుంటుందని మల్దకల్ ప్రాజెక్టు సీడీపీఓ హేమలత తెలిపారు. ఇందువాసి గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చెన్నయ్య, నీతి అయోగ్ జిల్లా కోఆర్డినేటర్ అఫ్జల్, ఉమెన్ హాబ్ జోష్న, ఐసీపీఎస్ సిబ్బంది ప్రకాష్, అంగన్వాడి టీచర్లు, ఆశాలు పాల్గొన్నారు.

పోషకాహారం అందించాలి

ఎర్రవల్లి: విద్యార్థులకు పోషకాలతో కూడిన ఆహారం అందించాలని మండల విద్యాశాఖ అధికారి అమీర్ పాషా అన్నారు. కొండేరులోని మండల విద్యాశాఖ కార్యాలయంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీసీహెచ్‌లకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆశాలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

బాలల పరిరక్షణ అందరి బాధ్యత

ధరూరు: బాలల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్ అన్నారు. బాలల పరి రక్షణ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని పెద్దపాడు గ్రామంలో స్త్రీ, శిశు సంస్థమ బాలల పరి రక్షణ కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

బాలల హక్కులను కాపాడుదాం

అయిజ: అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, ప్రజా ప్రతినిధుల ప్రజలతో కలిసి బాలల హక్కులను కాపాడుకుందామని ఇన్‌చార్జి ఎంపీడీఓ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని ఉత్తనూరు గ్రామంలో విలేజి లెవల్ చైల్డ్ ప్రొడక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జస్ట్ రైడ్స్ ఫర్ చిల్డ్రన్స్ సోషల్ మొబిలైజర్ మధు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలి

అయిజ: ప్రభుత్వ పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికులతో పాటు ఉపాధ్యాయులు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా సెక్టోరియల్ అధికారి శాంతిరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ రాములు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు, మధ్యాహ్న భోజన సిబ్బందికి, ఉపాధ్యాయులకు పాఠశాలల పరిశుభ్రతపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ మాట్లాడారు. పాఠశాల గదులు, వంట గదులు, పాఠశాల పరిసర ప్రాంతాల పరిశుభ్రతపై పలు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్‌లు రమేష్, సువార్తమ్మ, రేణుక, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, పారిశుద్ధ్య కార్మికులు, మధ్యాహ్న భోజన సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శాంతిరాజు

పాఠశాలల వంట ఏజెన్సీలకు శిక్షణ

ధరూరు: పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండే వంట వారికి ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయా గ్రామాల పాఠశాలల ఏజెన్సీలకు వంట ఎలా వండాలనే దానిపై శిక్షణ నిచ్చారు. వంట రుచి ఎంత ముఖ్యమో శుచి, శుభ్రత కూడా అంతే ముఖ్యమన్నారు. తాజా కూరగాయలు, ఆకు కూరలతోనే వంటలు చేయాలన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి కేంద్రీక రించిందని, వంట ఏజెన్సీలకు ఎలాంటి బకాయిలు లేకుండా చెల్లింపులు చేసినట్లు పాఠశాల కాంప్లెక్స్ జీహెచ్ఎం ప్రతాప్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాల వంట ఏజెన్సీలు, సీఆర్పీ నర్సింహులు పాల్గొన్నారు.



దరూరులో వంట ఏజెన్సీల శిక్షణ శిబిరంలో పాల్గొన్న ప్రతాప్‌రెడ్డి

అక్షరాస్యతలో అగ్రస్థానంలో నిలబెడదాం



గట్టులో ఎన్‌రోల్‌మెంట్ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ చెన్నయ్య

గట్టు: అక్షరాస్యతలో గట్టును అగ్ర స్థానంలో నిలబెట్టడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, అక్షరాస్యతను పెంచడానికి స్వచ్ఛంద సంస్థలతో పాటుగా ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, అందరు సహకరించాలని నీతి ఆయోగ్ జిల్లా కోఆర్డినేటర్ అఫ్జల్ కోరారు. మంగళవారం గట్టు ఉన్నత పాఠశాలలో కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్‌రోల్‌మెంట్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ చెన్నయ్య మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పదో తరగతిలో ఈ సారి మంచి ఫలితాలను సాధించారని, ఇక ముందు కూడా అదే విధంగా ఫలితాలు సాధించేందుకు ముందుకు సాగాలని కోరారు. ఎంఈఓ నల్లారెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను పూర్తి చేసిన వారిని ప్రాథమిక పాఠశాలల్లో అంగన్‌వాడీ టీచర్లు చేర్పించాలన్నారు. 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు 6వ తరగతిలో చేరే విధంగా ప్రాథమిక పాఠశాలల మెడ్మాస్టర్లు కృషి చేయాలని కోరారు. మధ్యలో బడి మానేయకుండా ఉపాధ్యాయులు పిల్లలపై దృష్టిని సారించాలని కోరారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల హెడ్మాస్టర్లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సత్యకళ, ఆలూరు హెడ్మాస్టర్ రామన్‌గౌడు, కేజీబీవీ ఎస్ఓ గోపిలత, నర్సింహులుగౌడు, రాజుసాగర్, రమేష్, అంగన్‌వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వేసవి చదువుల పంట



ధరూరు: మండలంలో నిర్వహించిన వేసవి చదువుల పంట 2025 శిక్షణ తరగతులు మంగళవారం ముగిశాయి. కేటీదొడ్డి, గట్టు మండలాలకు చెందిన 80 మంది యువకులతో 57 సమ్మర్ రెమీడియల్ సెంటర్‌ను నిర్వహించినట్లు ఎంఈఓలు వెంకటేశ్వరరావు, నల్లారెడ్డిలు తెలిపారు. 45 రోజులు పిల్లల కోసం నిరంతరం పని చేసిన యువతీ, యువకులను ఎంవీ ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ వెంకట్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో జీహెచ్ఎం విజయభాస్కర్, ఆగస్టీన్, సీఆర్పీఎఫ్ కన్వీనర్ యుగంధర్ గౌడ్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఘన సన్మానం

ధరూరు: మండలంలోని ర్యాలంపాడు గ్రామానికి చెందిన 10వ తరగతి విద్యార్థులను స్నేహ మహిళా సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. పది ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించి, గ్రామంలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులను పాఠశాల ఆవరణలో సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు సంతోషమ్మ, చిట్టెమ్మ, వీఓఏ శోభారాణి, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, హెచ్ఎం రాజేష్, కిశోర బాలికలు పాల్గొన్నారు.

